# ఆపరేషన్

**-దోనేపూడి ప్రేమ్‌దులారి**

అది మహానగరం.

నగరమంటే విస్తీర్ణపరంగా, జనాభా ప్రకారం పెద్దదనే కాదు ఒకళ్ల గురించి మరొకళ్లు పట్టించుకోనిదని కూడా అర్థం.

రంగనాథ్ రద్దీగా వున్న ఆ సెంటర్‌లో నిలుచుని ఎవరికోసమో ఎదురు చూస్తున్నాడు.

నిరీక్షణ ఎంతటి శాపమో అతనికి అర్థమవుతోంది.

తెలిసినవాళ్లెవరైనా తారసపడి ఇక్కడెందుకు నిల్చున్నావని అడుగుతారని భయంగా వుంది. అయినా అక్కడే నిల్చుని ఎవరికోసమో నిరీక్షిస్తూనే వున్నాడు.

ఇంతలో ఓ ఆటో దూసుకుంటూ వచ్చి అతని పక్కనాగింది. అందులో కూర్చుని వున్న రమ్యని చూడగానే చకచకా అటు వెళ్లి ఆటోలో కూర్చున్నాడు. ఆటో కదిలింది.

''ఎక్కడికో చెప్పావా?'' ఆమెకే వినిపించేటట్లు నెమ్మదిగా అడిగాడు.

''సికింద్రాబాద్ స్టేషన్‌కని చెప్పాను. అక్కడ నుంచీ వేరే ఆటోలో వెళ్దాం. రూమ్ బుక్ చేసేవుకదా?''

''చేసేను. ఇద్దరం వూరు నుంచి వస్తున్నట్లుండాలి. అందుకే చేతిలో ఈ బాగ్ కూడా పట్టుకొచ్చాను''

''ప్రతి పదిరోజులకి నీకిలా మూడ్‌వస్తే ఆఫీసులో హాఫ్‌డే సెలవు పెట్టి రాలేను'' చిరాకు పడుతున్నాడు.

''వెధవాఫీస్ మానేయ్. ఇరవై నాల్గుగంటలూ కలిసే వుండవచ్చు''

''ఇన్‌ప్రాక్టికల్ థింగ్స్ మాట్లాడకండి. నేనాఫీసు మానేస్తాను. మీరు మీ ఆవిడ, తల్లిదండ్రుల్ని వదిలేసి వస్తారా?''

''నువ్వు మీ ఆయన నుంచి విడాకులు తీసుకో. అలాగే నేనూ వచ్చేస్తాను''

''అందుకే జరగని విషయాల కోసం ఆలోచించవద్దంటున్నాను''

''అంటే ఇలా దొంగగా కలుసుకోవడం కన్నా మార్గం లేదంటావా?''

''నేను వస్తాను. ఎక్కడికి వెంటబెట్టుకుని వెళ్తావో వెళ్లు.''

''వెళ్తున్నానుగా''

''అవును. ఇలా ఏ మారుమూల హోటల్‌కో వెళ్లి గడపడం... మళ్లీ నెల తప్పగానే రహస్యంగా మరో మారుమూలనున్న ఆసుపత్రికి వెళ్లి తీయించుకు రావడం... ఇవేగా మనం వెళ్లే ప్రదేశాలు... అన్నట్టు ఈ నెల ఇంకా రాలేదు. వారంరోజులు దాటిపోయింది.''

''అబ్బా... ఆ విషయాలు ఇప్పుడు మాట్లాడకు. ఉన్న మూడ్ జారిపోతుంది''

ఆటో స్టేషన్ దగ్గర ఆగింది.

ఇద్దరూ దిగి నగరానికి కాస్త దూరంగా వున్న ఓ ప్రదేశానికి మరో ఆటో మాట్లాడుకున్నారు.

**నాలుగ్గంటలూ రతీమన్మథులు కూడా వాళ్లని చూస్తే సిగ్గుపడేలా ఆనందించారు. శృంగారపు అంచుల్ని చూసారు. ఆనందాన్ని అవధులు దాటేటట్లు అనుభవించారు.**



ఆ స్టార్ హోటల్‌కి సరాసరి వెళ్లారు. అంతకుముందే బుక్ చేసుకున్న రూమ్‌లోకి భార్యాభర్తలులా పెట్టెతోసహా వెళ్లారు.

రూమ్‌లోకి అడుగుపెట్టీ పెట్టకముందే లోపల






బోల్టు పెట్టుకున్నారు. మళ్లీ ఆ బోల్టు నాలుగు గంటల తర్వాతగానీ తెరువలేదు.

ఈ నాలుగ్గంటలూ రతీమన్మథులు కూడా వాళ్లని చూస్తే సిగ్గుపడేలా ఆనందించారు. శృంగారపు అంచుల్ని చూసారు. ఆనందాన్ని అవధులు దాటేటట్లు అనుభవించారు.

చీకటి పడిపోతోంది. ఇక విధిలేక బయల్దేరారు.

ఏడుగంటలకల్లా ఇంటికి చేరుకోకపోతే భర్తకి ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవాలి. ఇది ఆమె బాధ! ఏడుగంటలకల్లా చేరుకుంటే ఆఫీస్ నుంచి వస్తున్నట్లు రావచ్చు.

భార్యకి పెళ్లయి నాలుగేళ్లయినా కడుపు పండలేదు. గైనకాలజిస్టుకి చూపించమని అమ్మ గోల. పెళ్లయిన వెంటనే పిల్లలు వద్దని తనే భార్యకి కాపర్‌టీ వేయించిన సంగతి తల్లికి తెలీదు. భార్యనీ చెప్పవద్దన్నాడు. గైనకాలజిస్టు దగ్గర ఈ పూట అపాయింట్‌మెంట్ తీసుకున్నాడు. ఆవిడ వెయిట్ చేస్తుంటుంది. అదీ అతడి బాధ.

ఇద్దరూ బయలుదేరారు.

ఆమె స్టేషన్ దగ్గర దిగి వేరేఆటోలో ఇంటికి వెళ్లిపోయింది. అతను స్టేషన్ దగ్గరే వుండి ఇంటికి ఫోన్ చేసాడు. ''ఆఫీస్‌లో ఆలస్యమవడంతో సరాసరి హాస్పిటల్ దగ్గరకొచ్చాను. నువ్వు ఆటోలో ఇక్కడికి వచ్చెయ్. నీ కోసం వెయిట్ చేస్తుంటాను'' అని.

ఆ ప్రక్కనే వున్న నర్సింగ్‌హోమ్ దగ్గరకు వెళ్లి వెయిట్ చేయసాగాడు. మరో పావుగంటలో భార్య సీత వచ్చింది.

''మాకు పెళ్లయి నాలుగేళ్లయింది. పిల్లలు కలుగకుండా కాపర్‌టి వేయించాను...'' అంటూ డాక్టర్‌కి భార్యని చూపిస్తూ చెప్పాడు రంగనాథ్.

ఆమె పరీక్ష చేసింది. రేపు వస్తే కాపర్‌టి తీసేస్తానంది.

మర్నాడు సాయంత్రం నాల్గు గంటలకల్లా మామూలుగా కలిసే సెంటర్‌కి రమ్య వచ్చింది.

''నర్సింగ్‌హోమ్‌కి వెళ్దాం. నాకేదో అనుమానంగా వుంది'' మాటల్లో ఏదో బెదురు.

అటుగా పోతున్న ఆటోని కేకేసి ఇద్దరూ ఎక్కారు.

ఆటో ఓ నర్సింగ్‌హోమ్ ముందాగింది. అంతవరకూ ఇద్దరి మధ్యా మౌనం.

డాక్టర్ రమ్యని పరీక్షించింది.

''నెల తప్పింది'' రమ్య బిక్కమొహం వేసింది. రంగనాథ్ ముఖం పాలిపోయింది.

''ఇది మూడోసారనుకుంటాను. ఇలా ఎక్కువ సార్లు అబార్షన్స్ చేయించుకోవడం మంచిదికాదు. మీరో, మీవారో ఆపరేషన్ చేయించుకోకూడదూ?'' డాక్టర్ సలహా ఇచ్చింది.

రమ్య రంగనాథ్ వంక చూసింది.

అతను తల వంచుకున్నాడు.

''మావారు ఆపరేషన్ చేయించుకుంటారండీ ఈసారి'' నసిగింది రమ్య.

''చేస్తాను. కానీ మీవారు ఆపరేషన్ చేయించుకుంటానని మాటివ్వాలి''

''అలాగే డాక్టర్...'' రంగనాథ్ బలవంతాన అన్నాడు.

పది నిముషాల్లో రమ్యని థియేటర్‌లోకి తీసుకువెళ్లారు. మరో పది నిముషాల్లో బయటకు తీసుకువచ్చారు. ఓ గంట అక్కడే రెస్టు తీసుకుని బయలుదేరారిద్దరూ.

''రేపు మీరు ఆపరేషన్ చేయించుకోవాలి'' రంగనాథ్ గుండెలు గుభిల్లుమన్నాయి.

''రేపుదయం ఆఫీస్‌కి సెలవుపెట్టి నేనూ వస్తాను. ఓ గంట... చిన్న ఆపరేషన్''

''ఆపరేషన్ అంటేనే నాకు భయం''

''నాకెన్ని ఆపరేషన్లయినా భయం ఉండదా? రేపు మీరు ఆపరేషన్ చేయించుకోకపోతే ఇక మనిద్దరం కలిసేదిలేదు''

''అంతమాటనకు. నీకోసం ఆపరేషనే కాదు గంగలో దూకమన్నా దూకుతాను.''

''గుడ్‌బాయ్...'' రంగనాథ్ బుగ్గమీద ప్రేమగా చిటిక వేసింది రమ్య.

ఇద్దరూ ఎవరిళ్లకు వారు వెళ్లిపోయారు.

మర్నాడుదయం రంగనాథ్ పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్నాడు. అంతేకాదు సాయంత్రం పిల్లలు పుట్టడానికి భార్యని నర్సింగ్‌హోమ్‌కి తీసుకువెళ్లి కాపర్‌టీ తీయించాడు. అయినా నీకు పిల్లలు పుట్టరని అతను భార్యకి ఇప్పుడే కాదు ఎప్పుడూ చెప్పలేదు. చెప్పడు.

★



## డింపుల్ కొత్త డ్యూటీ!

సన్నీ-డింపుల్ కపాడియాల ప్రేమాయణం ఈనాటిది కాదు, గత కొన్నేళ్లుగా వార్తల్లో వినిపిస్తూనే వుంది. కొండొకచో ఇద్దరూ కలిసి ఈ సంగతి విషయంలో కాస్త అటూ ఇటూగా 'ఊ' అన్నారు కూడా. అదలా వుంటే- ఓ వైపు కూతురు కెరీర్ కూడా ఏమంత ఆశాజనకంగా లేదు, మరో వైపు తన కెరీరూ గొప్పగానూ లేకపోవడంతో డింపుల్ కపాడియాకి ఏం చేయాలో పాలుపోవడం లేదు. ప్రియుడు సన్నీ కెరీర్ కూడా అంతంత మాత్రంగానే వున్న సంగతీ ఆమెకీ తెలుసు. సన్నీ సొంతంగా నిర్మిస్తూ దర్శకత్వాన్ని కూడా నిర్వహిస్తున్న 'లండన్' సినిమాపై అతనికి బోల్డన్ని ఆశలున్నాయిప్పుడు. పనీ పాటా లేని డింపుల్ ఇప్పుడు ఈ చిత్రం షూటింగ్‌లో సన్నీకి చేదోడు వాదోడుగా వుంటూ అందరి దృష్టినీ ఆకట్టుకుంటూ కాలక్షేపం చేస్తోంది!

-జె.ఎం.